# ఆశ అత్యాశలే సైబర్ నేరగాళ్ల ఆయుధాలు

**10 పేడితే 100 వస్తుంది అంటే అది మోసమాని గ్రహించండి: డీఎస్పీ నరేందర్ గౌడ్...**

**డబ్బులు పోయాక బాధపడేకంటే సైబర్ నేరల నుంచి ముందే జాగ్రత్త పడండి: సీఐ రంగా కృష్ణ**



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** సైబర్ నేరాలు దేశ వ్యాప్తంగా రోజు రోజుకి పెరిగి పోతున్నాయని గ్రామీణ ప్రాంతాలలో ఉండే వారు కాకుండా చదువుకున్న అమాయకులను టార్గెట్ చేస్తూ సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్ లు, లోన్ యాప్స్,గిఫ్ట్ వోచర్, కెవైసి,అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మేము బ్యాంకు నుండి అని చెప్పి మీ బ్యాంకు వివరాలు అడిగేతే చెప్పరాదు, తెలియని నంబర్స్ నుండి కెవైసి డీటెయిల్స్ ఎక్స్పైరీ అయినవని మొబైల్ నెంబర్ కి ఎస్ఎంఎస్ ద్వారా కేవైసీ అప్డేట్ చేయండి అని లింక్స్ ద్వారా వాట్సాప్ ద్వారా ఫైల్స్ పంపిస్తారు ఒకవేళ ఓపెన్ చేస్తే మన అకౌంట్ ఖాళీ అవుతుంది లింకులు పంపి వారి నుండి డేటా సేకరించి బెదిరింపులకు పాల్పడుతూ సైబర్ నేరాలు చేస్తున్నారని డి.ఎస్.పి నరేందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం నాడు తూప్రాన్ డిఎస్పీ కార్యాలయంలో సైబర్ నేరాల అవగాహనా కల్పిస్తూ వాల్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. అనంతరం సిఐ రంగాకృష్ణ ఎస్ఐ శివానందం మీడియా సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సైబర్ నేరాల పోస్టర్ రిలీజ్ చేయడం జరిగిందని అన్నారు, సైబర్ నేరగాళ్లు ఎలక్ట్రానిక్ వస్తువులు పాత వాహనాలు తక్కువ ధరకు అమ్ముతామని సోషల్ మీడియా ఫేస్బుక్లో, ఓఎల్ఎక్స్ ప్రకటనలు ఇస్తూ వస్తూనే మీకు చూపించకుండా ముందుగా డబ్బులు వసూలు చేసి మిమ్మల్ని మోసం చేస్తారు సైబర్ నేరగాళ్లు మారువేషంలో పోలీసులుగా వీడియో కాల్ లో చూపించి మీరు కేసులు ఇరుక్కున్నారని భయానికి గురిచేసి నీ దగ్గర డబ్బులు వసూలు చేస్తారు ప్రజలు గమనించాల్సింది ఏందంటే పోలీసులు ఎప్పుడూ కూడా వీడియో కాల్స్ ద్వారా విచారణ కానీ అరెస్టులు కానీ చేయరని అన్నారు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొత్త కొత్త పన్నాగాలతో సైబర్ నేరగాళ్లు అమాయకులను మోసం చేస్తూ చెలరేగుతున్నారని తెలిపారు. పోలీసులు కానీ బ్యాంక్ అధికారులు కానీ అరెస్టు చేయడం కానీ ఓటీపీలు చెప్పమని అడగడం కానీ చేయరని దీనిపై ప్రజలు మరింత దృష్టి సారించి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజలలోకి అవగాహన తీసుకెళ్లడానికి సైబర్ క్రైమ్ బ్యూరో శాఖతోని కూడా అన్ని విధాలుగా ప్రజలకు అవగాహన కల్పిస్తామని ఆయన అన్నారు.

# పార్టీ కోసం పని చేసిన వారికే పదవులు



**ప్రతి ఒక్కరికీ పార్టీలో సముచిత స్థానం**

**కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం**

**మేడ్చల్ జిల్లా** కప్రా మండల్ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికే పార్టీ పదవులు దక్కుతాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించి గౌరవించే సంస్కృతి కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథులుగా నియోజకవర్గం కో ఆర్డినేటర్లు పారిజాత నరసింహారెడ్డి, దుర్గం భాస్కర్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు. నియోజకవర్గంలోని పది డివిజన్లకు పార్టీ అధ్యక్షులతో పాటు ఇతర అనుబంధ సంఘాల పదవులను సైతం నియమించడం జరుగుతుందన్నారు. అన్ని రకాల పదవులు కూడా పార్టీ కోసం పని చేసినటువంటి వారిని మాత్రమే గుర్తించి ఇస్తామన్నారు. ఇప్పటికే అన్ని డివిజన్లకు సంబంధించిన పదవుల కోసం పోటాపోటీగా దరఖాస్తులు సమర్పించారన్నారు. కార్యక్రమంలో చెర్లపల్లి,ఉప్పల్,కాప్రా కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి,రజిత పరమేశ్వర్ రెడ్డి,స్వర్ణరాజ్ శివమణి, ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్,డివిజన్ అధ్యక్షులు బకారం లక్ష్మణ్,రఫీక్ ,నాగ శేషు,కాశెట్టి ప్రసాద్ ,కోలేపాక అంజయ్య,కాప్రా సాయి గౌడ్,సింగిరెడ్డి వెంకట్ రెడ్డి,విజయ్, శ్రీకాంత్ గౌడ్,మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ,యూత్ కాంగ్రెస్,మహిళా కాంగ్రెస్,ఎస్.సి .సెల్ ,బి.సి.సెల్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కప్రా మండల ఆఫీస్ వద్ద రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..పాల్గొన్నా కార్పొరేటర్ స్వర్నారాజ్ శివమణి

**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్** మేడ్చల్ జిల్లా కాప్రా మండల ఆఫీస్ వద్ద మన ప్రియతమ నాయకుడు భావితరాలకు కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి మరియు కాప్రా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొబ్బరి నూరినాగ శేషు పాల్గొడం పాల్గొనడం జరిగింది.కాప్రా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొబ్బరి నూరినాగశేషు మాట్లాడుతూ రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ జోడోయాత్ర భారతదేశాన్ని ఐక్యంగా ఉండడానికి దోహద పడింది. నేటి యువతరానికి రాహుల్ గాంధీ మార్గదర్శకం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొబ్బరినూరి నాగరాజు పవన్ కుమార్ తోటకూర శ్రీకాంత్ శ్రీధర్ రెడ్డి సతీష్ యాదవ్ జగదీష్ షాబుద్దీన్ శ్యామ్



చారి శ్రీకాంత్ గౌడ్ మురళి రాజు రాకేష్ యాదవ్ మల్లారెడ్డి నరేంద్ర గౌడ్ సత్యనారాయణ ప్రశాంత్ గౌడ్ శ్రీహరి సంతోష్



చారి సంతోష్ నాగరాజ్ యాదవ్ ఇమ్రాన్ సిద్ధిక్ ప్రదీప్ హోలీ సయ్యద్ ముషత్ కాప్రా డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మేడ్చల్ బస్ డిపో నుండి పుణ్యక్షేత్రాల దర్శనం కొరకు ప్రత్యేక బస్సులు

**మేడ్చల్ వాస్తవ తెలంగా** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేడ్చల్ డిపో టి జి ఎస్ ఆర్ టి సి తేదీ 27/ 6/ 2025 శుక్రవారం నుండి కాళేశ్వరం టెంపుల్ రామప్ప టెంపుల్ వరంగల్ భద్రకాళి టెంపుల్ మరియు వేయి స్తంభాల గుడి టూర్ ప్యాకేజీ పెద్దలకు రూ.1200/- రూపాయలు పిల్లలకి రూ.600/- రూపాయలు మేడ్చల్ నుండి ఉదయం 5 గంటల బయలుదేరి 11:00 గంటలకు కాళేశ్వరం చేరి 13:30 గంటలకు బయలుదేరి రామప్ప గుడికి 15:30 చేరి 16:30 గంటలకు బయలుదేరి వరంగల్ భద్రకాళి టెంపుల్ కు 18:15 గంటలకు చేరి 19:00 గంటలకి బయలుదేరి వెయ్యి స్తంభాల గుడికి 19:15 గంటలకు చేరి 19:50 గంటలకు బయలుదేరి 22:10 చేరును 35 టు 40 మంది భక్తులు ఉన్నచో మీ కాలనీ లేదా ప్రాంతం నుండి ప్రత్యేక బస్సు సమకూర్చబడును పుణ్యక్షేత్రాల దర్శన భాగ్యం



అతి తక్కువ ఖర్చుతో క్షేమంగా సుఖవంతమైన ప్రయాణం సమకూర్చాలని మా ఎండి గారు నిర్ణయించారు కావున ఇట్టి స్పెషల్ బస్సు సౌకర్యాన్ని మేడ్చల్ మరియు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోగలరు మరిన్ని వివరాలకు 9959226152 లేదా 98497 37131 నంబర్లకు సంప్రదించగలరు.

# అనుమతులేని ప్రైవేట్ విద్యసంస్థలను మూసివేయాలి ఎస్ఎఫ్ఐ ప్రైవేట్ విద్యా సంస్థలఅధిక పీజులు వసూలుచేస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ఎస్ఎఫ్ఐఆధ్వర్యం లో మండల విద్యా శాఖ అధికారికి వినతి పత్రం అందజేయడం జరిగింది ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శులు టీ రాజేష్. ప్రభుత్వ పాఠశాలకు మౌలిక వసతులు కల్పించాలిపాఠ్యపుస్తకాలుయూనిఫామ్స్ అందించాలి ప్రైవేట్ విద్యా సంస్థలో యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు , ఇతర వస్తువులు తమ పాఠశాలలోనే తీసుకోవాలి అని విద్యార్థులను ఒత్తిడికి గురిచేస్తున్న అటువంటి పాఠశాల యాజమాన్యాలపై విద్యా హక్కు చట్టం ప్రకారంగా చర్యలు తీసుకోవాలి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా విద్యాశాఖ అధికారికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది ప్రైవేట్ పాఠశాల పై అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలి చూసి చూడనట్లు అధికారులు నడవడిక ఉన్నది దాని మూలంగా



ఫీజుల దందాని కొనసాగిస్తున్నారు తక్షణమే వాటిని నియంత్రించాలి , ప్రైవేట్ పాఠశాలలు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయి అని అన్నారుప్రభుత్వం నుండి విద్యాశాఖ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండాలేకున్నా పెద్ద పెద్ద హోల్డింగులు ఏర్పాటు చేసుకొని అడ్మిషన్లు చేస్తున్నారన్నారు ఇంత జరుగుతున్న కూడా డిఈఓ జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా విచ్చలవిడిగా ప్రైవేట్ కార్పొరేటు పాఠశాలలు రెచ్చిపోతున్నాయి అన్నారులక్షల రూపాయల్లో ఫీజులుతీసుకుంటూ విద్యార్థులతల్లిదండ్రులను మోసంచేస్తున్నాం ఇప్పటికైనా ప్రభుత్వఅనుమతులు లేకుండా నడుస్తున్నటువంటి ప్రైవేట్ కార్పొరేటు పాఠశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వాటిని గుర్తించి వెంటనే మూసి వేయాలి లేదంటే జిల్లా విద్యాశాఖ అధికారి కలెక్టర్ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లాసహాయ కార్యదర్శి టీ అర్జున్ జిల్లా సభ్యుడు మహేష్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# మోదీ 11 ఏళ్ల అభివృద్ధిని ప్రతి ఇంటింటికి తీసుకెళ్లాలి.






**తూప్రాన్ లో వికసిత సంకల్ప సభ పాల్గొన్న ఉమ్మడి మండలల బీజేపీ నాయకులు.**

**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మరియు జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ఆదేశానుసారం నేడు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 11సంవత్సరాల పాలన లోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని తూప్రాన్ మండల బిజెపి అధ్యక్షులు పిట్ల పోచయ్య అన్నారు, గురువారం రోజున మండల అధ్యక్షుడు పిట్ల పోచయ్య, ఆధ్వర్యంలో మోదీ 11 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా వికాసిత సంకల్ప సభ తూప్రాన్ మనోహరాబాద్ మండలాల నాయకులతో సభ నిర్వహించరు కార్యక్రమం లో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ నిధుల తోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని, సి. సి. రోడ్ల తో పాటు ప్రకృతి వనాలు, స్మశాన వాటికల నిర్మాణం, ఉపాధి హామీ రోడ్ల పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. రేషన్ బియ్యం ఒక్కొక్కరికి 5కిలోలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో కేంద్రం వాటా ఉందన్నారు. పాలన పై ఇంటిటా ప్రచారాన్ని చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ. సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

**నాలుగో వార్డ్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలు**

**మేడ్చల్ వాస్తవ తెలంగాణ** మేడ్చల్ మున్సిపల్ పరిధి 4 వ వార్డ్ కిష్టాపూర్ లోని వీకర్ సెక్షన్ కాలనీ, అర్చన కాలనీలో 37 లక్షల సి అండ్ ఐ జి ఆర్ ఎస్ నిధులతో నూతనంగా నిర్మించనున్న పలు సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ త్రిసభ్య కమిటీ సభ్యులు రెడ్డంగారి నవీన్ రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్, మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మండల అధ్యక్షులు గోమారం రమణారెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి తొంట యాదయ్య తో కలిసి పనులను ప్రారంభించారు. కిష్టాపూర్ వీకర్ సెక్షన్ కాలనీలో 16 లక్షల



రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు అర్చన కాలనీలో 16.75 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్డు నిర్మాణ పనులు, కిష్టాపూర్ గ్రామ పరిధిలో 4.75 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్డు నిర్మాణ పనులు నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలోఅర్చన కాలనీ అసోసియేషన్



అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్ చారి, కాలనీవాసులు కమలాకర్ రెడ్డి, వేముల సత్యనారాయణ రెడ్డి, సురేందర్ రెడ్డి, గంగయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, హనుమంత రెడ్డి, సత్యనారాయణ, మల్లారెడ్డి, వేముల రంజిత్ రెడ్డి టీ.సుధాకర్ ,టి.ప్రభాకర్ ,డి. నవీన్, నాగార్జున రెడ్డి,కె మహేష్ ,పి. నాగరాజు,పి. స్వామి, సిచ్ . శ్రీనివాస్, పి . యాదగిరి, టి రమేష్ బాబు, మరియు తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేట్ పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు చేరిక



**మండల విద్యాధికారి**

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని ప్రాథమిక పాఠశాలలు నాగులపల్లి మరియు కోనాపూర్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. నాగులపల్లి ప్రాథమిక పాఠశాలలో 45 మంది విద్యార్థులకు కొమ్మూరి చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు, రాత సామగ్రి అందజేశారని, గ్రామ పంచాయితీ కార్యదర్శి అంజు బాయ్ డిజిటల్ బోధనకు స్మార్ట్ టీ.వీ బహుకరించారని, గ్రామయువకాంగ్రెస్ నాయకులు శివనందంగౌడ్,వారి తండ్రి నాగులపల్లి శంకరయ్య గౌడ్ జ్ఞాపకార్థం విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాస్ లు అందించారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ప్రాథమిక పాఠశాల కోనాపూర్ నందు దాదాపుగా ఎనిమిది మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ పొందినారని, అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు అబ్దుల్ కలాం వారి బాబును మరియు వంట మనిషి నాగమణి వారి మనుమరాలును కూడా ప్రైవేట్ పాఠశాల నుండి ఈ పాఠశాలలో అడ్మిషన్ చేయడం అభినందనీయం, మండలంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలకు,ప్రైవేట్ పాఠశాల నుండి వచ్చి మరి అడ్మిషన్లు పొందుతున్నారని ఇది చాలా సంతోషకరమైన విషయం అని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. నాగులపల్లి పాఠశాలలో దాతల సేవలు అమోఘం అని, పాఠశాల విద్యార్థుల సంఖ్య పెరగటంకు కృషి చేసిన పాఠశాల



హెచ్.ఎం జయకృష్ణ, ఉపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్ ను ప్రత్యేకంగా అభినందించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎం.ఎన్.ఓ సుధాకర్ పాఠశాలలహెచ్.ఎం లు కొమ్మూరి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ డా.శ్రీనివాసు డా.సంతోషమ్మ,టీచర్స్ సిఆర్పిలు మల్లేశం రాజేశ్వర్ విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# మండల స్థాయి క్రీడా పాఠశాల ఎంపికలు ప్రారంభించడం మండల విద్యాశాఖధికారి పార్వతి సత్యనారాయణ





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాల (స్పోర్ట్స్ స్కూల్ ) కు ఎంపిక నిమిత్తం నేడు తూప్రాన్ మండల పరిధిలోని విద్యార్థులకు స్థానిక తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన మండల స్థాయి ఎంపిక పోటీలలో జిల్లా స్థాయికి ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు మండల విద్యాధికారి పర్వతి సత్యనారాయణ తెలిపారు. గురువారం ఉదయం తెలంగాణ రెసిడెన్షియల్ క్రీడా మైదానంలో నిర్వహించిన పలు అంశాలలో ప్రతిభ కనబరిచినటువంటి ఐదుగురు విద్యార్థులు ఈనెల 26న అవుట్డోర్ స్టేడియం మెదక్ నందు జిల్లా స్థాయి ఎంపికల్లో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్లు రమేష్ గంగాల, శ్వేతా కుమారి, సరోజినీ లు ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి పర్వతి సత్యనారాయణ తెలిపారు.

